మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# ప్రజావాణికి 65 ఫిర్యాదులు

**ప్రజల ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి**

**గద్వాల ప్రతినిధి జులై 1 ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

# మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పథకాల అమలు

**మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మక్తల్,జులై 01 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకు మాత్రమే ప్రభుత్వ పథకాల లబ్ది చేకూర్చే విధంగా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్దిదారులకు సంబంధిత చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 69 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ సువర్ణరాజు, నాయకులు జి. లక్ష్మారెడ్డి, గడ్డంపల్లి హన్మంతు, కావలి తాయప్ప,గణేష్, రవికుమార్, గడ్డం రమేష్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

**ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరణలో కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 01 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్‌కు అందజేశారు. ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ ఆయా ఫిర్యాదులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, బిసి సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలలు, సర్వే ల్యాండ్ రికార్డ్స్, కార్మికశాఖలు, ఇతర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రజల నుండి స్వీకరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, డిఆర్ఓ కె.వి.వి. రవికుమార్, జడ్పీ సీఈఓ రాఘవేంద్రరావు, డిఆర్‌డిఓ నర్సింహులు పాల్గొన్నారు.



ఫిర్యాదును స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్రిబోయి

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 01 ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 78 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలపై, ఇతర సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వివిధ మండలాల పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లాకు చెందిన అన్ని శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర...

**- మెగా సర్జికల్‌తో సకల రోగాలకు వైద్యం...**

**- ఒకే రోజు 100 ఆపరేషన్లు... - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట, జులై 01 ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంత ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ ప్రజలకు చేరువై నేనున్నానే భరోసాను కల్పిస్తూ ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిస్థితులను బాగు చేసేందుకు స్వయాన డాక్టర్ కావడంతో తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించేందుకు ప్రతి మండల కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రంలో సర్జికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి అన్ని రకాల వ్యాధులకు వైద్యాన్ని అందించడంతో పాటు ఆపరేషన్లను నిర్వహించి పేదోడి గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. సోమవారం అచ్చంపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సర్జికల్ క్యాంప్‌ను నిర్వహించి ఒకే రోజు 100 ఆపరేషన్లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట ప్రజల యోగా క్షేమాలను ప్రతినిత్యం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి వారిని అభివృద్ధి పర్చడమే తన ఏకైక లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నల్లమల్ల ప్రాంతం ఎంత వెనుకబడి అభివృద్ధికి నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్యానికి ఇబ్బందులు లేకుండా పాఠశాలలో మౌళిక వసతులను కల్పించడంతో పాటు పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ముందడుగు వేస్తామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో హెల్త్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు వైద్యాన్ని అందిస్తామని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైద్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ

# నేడు మండలంలో మంత్రి సీతక్క పర్యటన

**ఉప్పునుంతల,అచ్చంపేట, జులై 01 ప్రభాతవార్త :** నేడు మంగళవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క మండలంలో పర్యటించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. బల్మూరు మండలం జినుకుంట స్టేజీ నుంచి మామిళ్ళపల్లి, దాసర్లపల్లి మీదుగా తెల్కపల్లి మండలం రామగిరి వరకు 3.60 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన 2.97 కోట్లతో ఉప్పరిపల్లి నుంచి మామిళ్ళపల్లి వరకు బిటి రోడ్డు ప్రారంభోత్సవం, 49 లక్షల వ్యయంతో నిర్మించిన పిఎసిఎస్ గోదాం ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు వెల్లడించారు. అదేవిధంగా ఉప్పరిపల్లి పాఠశాలలో డిజిటల్ తరగతులు మంత్రిచే ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు.



# వనపట్ల గ్రామంలో విషాదచాయలు...

- మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి..
- తల్లి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు అనంతలోకాలకు..
- తండ్రి భాస్కర్ పరిస్థితి విషమం
- పసితనంలోనే వందేళ్లు నిండించావా.!
- రేపటి కలల కోసం నిద్రిస్తున్న చిన్నారులను నిద్రలోనే చిధిమేసావా.!



మృతి చెందిన కుటుంబ సభ్యులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 01 ప్రభాతవార్త:** అభం శుభం తెలియని చిన్నారులు... తల్లి గోరు ముద్దలు తింటూ అల్లారు ముద్దుగా తల్లిదండ్రులకు చేరువై బుడిబుడి అడుగులతో చిందేస్తూ తల్లిదండ్రుల కష్టా సుఖాలను మైమరిపించి తల్లి ఒడిలో హాయిగా నిద్రిస్తున్న చిన్నారులను ఆ దేవుడు నిద్రలోనే చిధిమేసి రేపటి కలలను కాలరాసాడు ఆ కసాయి దేవుడు. దేవుడా అంటూ చేతు లేత్తి మొక్కితే కరుణ కటాక్షాలు కురిపిస్తావా అని కలలు కంటున్న అభాగ్యుల జీవితాల్లో ఆ కలలు కన్నీటి దారాగా మిగిల్చావా.. ఆ పసిబుగ్గలు ఆరని చిన్నారులు నీకేం అన్యాయం చేశారయ్యా! కోటి ఆశలతో రేపటి స్వప్నం నేరవేరేందుకు తెల్లవారితే అమ్మ చేతిలో అల్లారుముద్దుగా ఆలన పాలన పొందాల్సిన చిన్నారులు నిద్రలోనే అనంతలోకాలకు పోవడం ఆ గ్రామ ప్రజలను శోక సంద్రంలో ముంచెత్తింది. వివరాల్లోకి వెళితే... నాగర్‌కర్నూల్ జిల్లా వనపట్ల గ్రామానికి చెందిన గొడుగు భాస్కర్, పద్మ (28) భార్యభర్తలకు ఇద్దరు కుమార్తెలు పుష్ప (6), వసంత (07), కుమారుడు విక్కి 15 నెలల బాబు ఉన్నాడు. భాస్కర్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తూ రోజు లాగే రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి తిని నిద్రించారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి అర్ధరాత్రి ఇంటి పైకప్పు కూలి తల్లి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు అక్కడికక్కడే మృతి చెందారు. తండ్రి భాస్కర్ పరిస్థితి విషమంగా ఉండటంతో నాగర్‌కర్నూల్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకొని సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కూలిన మట్టి మిద్దె

**వనపట్ల ఘటనపై మంత్రి జూపల్లి దిగ్భ్రాంతి...**

**-మృతుల కుటుంబానికి అండగా ఉంటాం...**

నాగర్‌కర్నూల్ మండలంలోని వనపట్ల మట్టి మిద్దె కూలీ ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందిన ఘటనపై ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మట్టి మిద్దె కూలి ఇంట్లో నిద్రిస్తున్న పద్మతో పాటు ఆమె ఇద్దరు కుమార్తెలు పుష్ప, వసంత, రిత్విక్ మృతి చెందడం చాలా బాధకరమన్నారు. ఈ సంఘటనపై అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం రాత్రి కుండపోత వర్షం కురియడంతో ఇళ్లు కూలిపోయిందని అధికారులు మంత్రికి వివరించారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. తీవ్రంగా గాయపడిన భాస్కర్‌కు సరైన వైద్య సేవలు అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



## లే అవుట్ ప్లాట్ల అనుమతి విషయంలో

# ప్రభుత్వ నిబంధనలు పాటించాలి...!

**దరఖాస్తులను గరిష్టంగా 21 రోజుల్లో పరిష్కరించాలి...!**

**అప్రోచ్ రోడ్ 60 ఫీట్లు ఉండాలని, రోడ్లు, 10 శాతం ఖాళీ స్థలం**

**ప్రభుత్వం పేరు మీద గిఫ్ట్ డీడ్ చేసి సంబంధించిన**

**పత్రాలు సమర్పించాలి...! జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి 01 ప్రభాతవార్త :** లే అవుట్ ప్లాట్ల అనుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలి అని సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లే అవుట్ కమిటీ సమావేశమై కమిటీ ముందుకు వచ్చిన లే అవుట్లపై చర్చించారు. లే అవుట్ అనుమతి కొరకు వచ్చిన దరఖాస్తులను గరిష్టంగా 21 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందని అందువల్ల కమిటీ లో ఉన్న మున్సిపల్ శాఖలో పాటు , రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ శాఖలు క్షేత్రస్థాయిలో సైట్ ను పరిశీలించి నిబంధనలకు లోబడి ఉన్నట్లయితే ఆన్లైన్ ద్వారా ఆమోదాన్ని తెలపాల్సి ఉంటుందన్నారు. అప్రోచ్ రోడ్ 60 ఫీట్లు ఉండాలని, రోడ్లు, 10 శాతం ఖాళీ స్థలం ప్రభుత్వం పేరున గిఫ్ట్ డీడ్ చేసి సంబంధించిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ రోజు కమిటీ ముందుకు నాలుగు లే అవుట్ లు దరఖాస్తులు పరిశిలనకు రాగా సరైన దస్త్రాలు లేని కారణంగా తదుపరి సమావేశంలో చర్చించుకున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఆర్ అండ్ బి కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యానాయక్, ఇరిగేషన్ అధికారి, లే అవుట్ డెవలపర్లు తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

## కలెక్టర్ కార్యాలయం ఎదుట

# ఆత్మహత్యాయత్నం..

**తన భూమిని కబ్జా చేశారంటూ మనస్థాపానికి గురై ప్రజావాణి కార్యక్రమంలో పురుగుల మందు తాగిన రైతు పరుశరాముడు**

**వెంటనే ఆస్పత్రికి తరలించిన పోలీసులు**



రైతును ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు

**గద్వాల ప్రతినిధి జులై 1 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం, ఐజ మండలం, గుడిదొడ్డి గ్రామంలో రైతు పరుశురాముడుకు చెందిన సర్వే నెంబర్ 321లో 5 ఎకరాల భూమిని ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేశారని, ఇట్టి విషయాన్ని ఐజ తాసిల్దార్‌కు, జిల్లా కలెక్టర్‌కు పలు సందర్భాలు ఫిర్యాదు చేసినప్పటికి ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి ముందు రైతు పరుశురాముడు తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న పోలీసులు గమనించి రైతు పరుశరాముడుని పోలీస్ బైక్‌పై హస్పిటల్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్లితే తనకు సంబంధించిన ఐదు ఎకరాల భూమిని ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేయడంతో, పలు మార్లు అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోక పోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించినాను అని, మాకు న్యాయం జరగ లేదంటూ రైతు పరుశురాముడు వీరి కుటుంబ సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# కోయిల్‌సాగర్ ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్

**- మొదటిసారి ప్రాజెక్టు నీటిస్థోమత పరిశీలించిన కలెక్టర్**

**దేవరకద్ర,జులై 01 ప్రబాతవార్త:** జిల్లాలోని భారీనీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు.ఈ సందర్బంగా సంబందిత అధికారులను కలెక్టర్ అడిగి అన్ని విషయాలు తెలుసుకొన్నారు.ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండితే ఏ మేరకు సాగునీరు అందించగలమని,తదితర విషయాలను కూడ అడిగి తెలుసుకొన్నారు.ప్రాజెక్టు నిండితే ఫ్లడ్ వాటర్ ఏ మేరకు ప్రవహిస్తుందని అడిగి తెలుసుకొన్నారు.ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల కింద ఎంత ఆయకట్టుకు సాగునీరు అందుతుందని కూడ కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు.ప్రాజెక్టును కలెక్టర్ స్వయంగా తిరిగి పరిశీలించారు.నీటి స్థోమత పరిశీలించారు.ప్రాజెక్టు నీటి అంచనాపై ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు.జిల్లాకు వచ్చిన తరువాత కలెక్టర్ ప్రాజెక్టు వద్దకు రావడం ఇదే మొదటిసారి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ డీఈఈ పి.కిరణ్‌కుమార్ పంప్ హౌస్ డీఈ నయీం,ఏఈఈ జీకిర్‌హుసేన్,యంపీడీఓ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కోయిల్‌సాగర్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు నిర్లక్ష్యం చెయ్యొద్దు...!

**సత్వరమే పరిష్కరించి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి...!**

**సీజనల్ వ్యాధుల పై అప్రమత్తత ఉండాలి...!**

**హై ఫివర్ కేసులను అన్నింటికి రక్త నమూనాలు తీసి పరీక్షలు చేయించాలి...!**

**డ్రెయిన్‌లు క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి...!**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి జులై 01 ప్రభాతవార్త :** ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు నిర్లక్ష్యం చెయ్యొద్దు అన్ని ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్‌తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు.ఈసందర్భంగా కలెక్టర్ గత వారంలో వచ్చిన 107 ఫిర్యాదులలో పరిష్కారం కానీ ఫిర్యాదులపై శాఖల వారీగా వివరణ అడిగారు.వచ్చిన ఫిర్యాదులకు రెండు రోజుల్లో పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేయాలని పరిష్కారం కాని వాటికి ఉన్నతాధికారులకు లేదా సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 74 ఫిర్యాదులు వచ్చాయి.

**సీజనల్ వ్యాధుల పై అప్రమత్తత**

వర్షాకాలం ప్రారంభం అయినందును జిల్లాలో డయేరియా, డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా లైన్ డిపార్మెంట్‌లు కృషిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ , మిషన్ భగీరథ, సంక్షేమ శాఖ, విద్యా, వైద్య శాఖలు తమ బాధ్యతలను పకడ్భందీగా నిర్వహిస్తే జిల్లాలో అంటూ వ్యాదులు రాకుండా చేసుకొవచ్చన్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని పరిసరాల పరిశుభ్రత, పక్భందీగా చెత్త సేకరణ, డ్రెయిన్‌లు క్రమం తప్పకుండా శుభ్రం చేయించడం, నిటీ నిలువ ఉండకుండా అవగాహన కల్పించడం జరగాలన్నారు. ప్రతి నెల 1,11,21 వ తేదీలలో మంచినీటి ఒవర్ హెడ్ ట్యాంక్‌లను శుభ్రపరచడం , క్లోరినేషన్ చేయడం, ఎక్కడ నీటి కలుషితం కాకుండా పకడ్భందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ , పాఠశాలల్లో పిల్లలు సరిగ్గా చేతులు కడుక్కొని భుజించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి ఎక్కడైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయో అని తెలుసుకొని ప్రాథమిక వైద్యం అందించటంతో పాటు వాటి వివరాలు పై అధికారులు పంపించాలని సూచించారు. హై ఫివర్ కేసులను అన్నింటికీ రక్త నమూనాలు తీసి పరీక్షలు చేయిచాలని ఎక్కడైనా డెంగ్యూ, మలేరియా, సెటీరియా కేసులు నమోదు అయితే నివేదికను కలెక్టర్‌కు

- మిగతా2లో..

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదుల పరిశీలన...!

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం...!

### వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

**వనపర్తి ప్రతినిధి జులై 01 ప్రభాతవార్త :** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని



ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లోక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు. సోమవారం జిల్లాలోని మొత్తం 12 ఫిర్యాదులు రావడం జరిగింది.

# క్రిమినల్ చట్టాల్లో మార్పులు..

## ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించిన స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు



క్రిమినల్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

**శ్రీరంగపురం జులై 01 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం భారతీయ చట్టాలలో కొత్త మార్పులు చేస్తూ, మారిన నూతన క్రిమినల్ చట్టాలు జులై 1 నుండి అమలులోకి వస్తుందని, మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రజలకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. .మైనర్ పై అత్యాచారం కేసులో నిందితుడికి మరణశిక్ష, గ్యాంగ్ రేప్ కేసులో నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్ష, ఎఫ్ఐఆర్ నమోదైన 90 రోజుల్లో కేసుకు సంబంధించిన అప్డేట్స్ కచ్చితంగా నమోదు చేయాలని, కేసు విషయంలో మైనర్లు, మహిళలు, సీనియర్ సిటిజన్స్ కు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదని, ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేస్తే ఏడాది జైలు శిక్ష పడుతుందని, ఆర్గనైజ్డ్ క్రైమ్స్ విషయంలో కొత్త చట్టం రూపకల్పన, తీవ్రవాదాన్ని పూర్తి స్థాయిలో పేర్కొన్న కొత్త చట్టాలపై, రాజద్రోహం పై పూర్తిగా రద్దయిన చట్టం, సంఘసేవ పేరుతో చేసే తీవ్రమైన చర్యలకు కూడా శిక్ష వేసే అవకాశం ఉంటుందని, కోర్టులో మొదటి వాదన జరిగిన 60 రోజుల్లో అభియోగాలు నమోదు చేయాల్సి ఉంటుందని, కేసులో వాదనలు పూర్తయిన 45 రోజుల్లో తీర్పు ఇవ్వాల్సిందేనని తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైక్లింగ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



సైక్లింగ్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**మాగనూరు,జులై 01 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అకాడమి అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ నందకిశోర్ గోకుల్, సైక్లింగ్ కోచ్ విజయభాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 1న మాగనూరు, కృష్ణ మండలాల బాలురకు మాగనూర్ మండల కేంద్రం నుండి కున్సి గ్రామం వరకు 5 కి.మీ. రోడ్ స్పీడ్ సైక్లింగ్ పోటీలను 12 నుండి 15 సంవత్సరాల మధ్య గల బాలురకు నిర్వహించడం జరిగింది. ఈ సైక్లింగ్ పోటీలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించి, సైకిల్ తొక్కడం అందరిని సంతోషపరచడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో క్రీడల్లో రాణించి, జాతీయస్థాయికి ఎదగాలని, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ సైకిల్ పోటీలలో దర్శన్, ఆకాష్, రాకేష్, అక్బర్, గణేష్, సందీప్‌గౌడ్ రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికయ్యారని బి. గోపాలం తెలిపారు. వీరు బోనఫైడ్, ఆధార్ కార్డుతో ఈనెల మూడు, నాలుగు తేదీలలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో గల సైక్లింగ్ అకాడమీలో జరిగే పోటీలలో పాల్గొంటారని ప్రధాన కార్యదర్శి బి. గోపాలం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌గౌడ్, అశోక్‌గౌడ్, పెద్దింటి రాజు, వాకిటి శ్రీనివాసులు, వేణుగోపాల్, కృష్ణయ్య, గోవింద్, పీఈటీలు రాకేష్, అమ్రేష్, శ్రీవాణి, రమేష్‌కుమార్, వందమంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# మెనుతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### ఎన్ఎస్‌యూఐ డిమాండ్

**అచ్చంపేట, జులై 01 ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెను ప్రకారంగా నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎన్ఎస్‌యూఐ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు సంతోష్ డిమాండ్ చేశారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిను



వసతి గృహంలో భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

లందరు పేదింటివారేనని, వారికి ప్రభుత్వం అందించే నాణ్యమైన భోజనాన్ని అందించి నాణ్యమైన విద్యను అందించడమే ఉపాధ్యాయుల, వసతి గృహ నిర్వాహకుల బాధ్యత అని గుర్తుచేశారు. వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు ఎలాంటి సమస్యలు కలిగిన తక్షణమే పరిష్కరించి విద్యార్థినుల బాగోగులు చూసి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు అధ్యాపకులను కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ అచ్చంపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సోహెల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మంతునాయక్, అచ్చంపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్‌యాదవ్, బాలు తదితరులు ఉన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశ పోటీలకు

# జిల్లా నుంచి 27 మంది ఎంపిక

**మక్తల్, జులై 01 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతి ప్రవేశాల కోసం ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపిక పరీక్షలో నారాయణపేట జిల్లా నుంచి మొత్తం 29 మంది బాలబాలికలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శెట్టి వెంకటేష్ తెలిపారు. పోటీలకు ఎంపికైన వారు ఈనెల 11,12 తేదీలలో హకీంపేటలోని క్రీడా పాఠశాలలో నిర్వహించే ఎంపిక పోటీల్లో పాల్గొనాలని సూచించారు. 11న ఉదయం హకీంపేటలో అధికారులకు రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. వీరిలో 18 మంది బాలురు, 11 మంది బాలికలు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వివరించారు. బాలికల విభాగంలో ఎన్.మహిత (మద్దూరు), ఎం.సాయి ప్రవళిక (పెద్దాపూర్), కె. హయతి (నారాయణపేట), ఉడత శ్రీవల్లి (దామరగిద్ద), వి. శ్రీలక్ష్మి (ఉజ్జెల్లి), జె. అనిత



జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శెట్టి వెంకటేష్

(ఉజ్జెల్లి), కె.భ్రమరాంబిక (ఉజ్జెల్లి), పి. అభిజ్ఞ (మక్తల్), సత్తిసారిక (దామరగిద్ద) ఎంపికయ్యారు. బాలుర విభాగంలో డి. లింగప్ప (మక్తల్), కె. పవన్‌కుమార్ (ఉజ్జెల్లి), రాజేష్ (జక్లేర్), బి. అర్జున్ (ఉజ్జెల్లి), టి.విశ్వనాథ్ (జక్లేర్), బి. అరవింద్ (మక్తల్), సి.మోహన్ (బాపన్‌పల్లి), జి. వికాస్ (మల్కాజ్‌గిరి), డి.అభినవ్‌సాయి (మద్దూరు), ఎం.అచల్ (జక్లేర్), పి. ఆంజనేయులు (ఉజ్జెల్లి), జి. సంతోష్ (బాపన్‌పల్లి), యు. శ్రావణ్‌కుమార్ (మక్తల్), ఎ.సాయికిరణ్ (జాజాపూర్), జి. రోహిత్ (గుండుమాల్), జి. మణికంఠ (ఉజ్జెల్లి), యశ్వంత్‌గౌడ్ (మాగనూర్), తిరుమలేష్ (మాగనూర్) ఎంపికయ్యారు. వీరు తమ బోనఫైడ్, ఆధార్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్, 3వ తరగతి ప్రగతిపత్రం, 5 ఫొటోలు తీసుకుని ఈనెల 11న ఉదయం 7 గం.ల వరకు హకీంపేట క్రీడా పాఠశాలకు చేరుకోవాలని కోరారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావుల

**కొత్తకోట జులై 01 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దారమోని గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సోమవారం మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి భాదిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు హోటల్ రాజు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాములు, నాయకులు కుర్మయ్య, డిసి రాములు, వెంకట్ కుమార్, ధనుష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 18వ వార్డులో క్లిన్, గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్

### ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**గద్వాల ప్రతినిధి జులై 1 ప్రభాతవార్త:** గద్వాల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో సోమవారం ఆ వార్డు కౌన్సిలర్ నరహరి గౌడ్ సోమవారం క్లీన్ , గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. వార్డులో శుచి, శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. వార్డులోని ప్రధాన రహదారి కుడి, ఎడమ ఈ వర్షాలకు మొలిచిన పిచ్చి మొక్కలు, కంప చెట్లను మున్సిపల్ దోజర్ ద్వారా తొలగించడం జరిగిందని కౌన్సిలర్ తెలిపారు. సోమవారం వార్డులోని అన్ని వీదులలో ఉన్న గడ్డి మొక్కలు, కంప చెట్లను తొలగించినట్లు కౌన్సిలర్ తెలిపారు. ప్రజలు కూడా ఎవరి ఇండ్ల ముందు పిచ్చి మొక్కలు మొలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఇంటి ముందర, డ్రైనీజిలో చెత్తా చెదారం వేయకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. వర్షపు నీటిని, మురికి నీటిని , కొళాయిల, మొరిలా ద్వారా వచ్చిన నీటిని నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కౌన్సిలర్ నరహరి గౌడ్ కోరారు.



18వ వార్డులో కంప చెట్లను తొలగిస్తున్న కౌన్సిలర్

# కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి:సిఐ

**ఆత్మకూర్ జులై 01 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన టువంటి భారతీయ కొత్త చట్టాలపై విద్యార్థిని విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. జులై 1 నుండి కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన టువంటి న్యాయ చట్టాలపై అవగాహన కల్పిస్తూ నేటి నుండి అమలులోకి వస్తున్న విషయాన్ని విద్యార్థిని విద్యార్థులతో పాటుగా సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగతం చేసుకోవాలని ఆయన అన్నారు. గతంలో మాదిరి కాకుండా కేంద్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించినటు వంటి చట్టాలు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని మహిళ లు ముఖ్యంగా జీరో ఎఫ్ఐఆర్ ద్వారా సత్వర న్యాయం పొందేందు కు అవకాశం ఉంటుందని ఆయన సూచించారు. అంతకు ముందుగా పోలీస్ స్టేషన్‌లో ఆత్మకూర్ పోలీస్ సిబ్బందికి కొత్త చట్టాలపై సిఐ మహేశ్వర్ ఎస్సై నరేందర్లు దిశా నిర్దేశం చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులను ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నూతన చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటుగా పోలీసులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించేందుకు సత్తువ న్యాయం పొందేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్సై నరేందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




కొత్త చట్టాల అమలుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ మహేష్ కుమార్

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టిఎస్ఎస్ఓ అధ్యక్షుడు లక్ష్మి నివాస్



కొత్తకోటలో కేక్ కట్ చేస్తున్న వైద్యులు

**కొత్తకోట జులై 01 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అద్యక్షుడు లక్ష్మీ నివాస్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో గొప్ప వృత్తి ఏదైనా ఉంది అంటే అది డాక్టర్ వృత్తే అని అన్నారు. అందుకే వైద్యులను దేవుళ్ళతో పోలుస్తారని చెప్పారు. చావు బతుకుల్లో ఉన్న వ్యక్తులకు జీవం పోసి ప్రాణాలు కాపాడే వారు వైద్యులని వీరి సేవలను వెలకట్టలేమని పేర్కొన్నారు. కరోనా సమయంలో వైద్యులు చేసిన సేవలు మరువలేనివని ఎందరో ప్రాణాలకు ఊపిరిపోసిన మహానియులు డాక్టర్లు అని వారి సేవలను కొనియాడారు. అదేవిధంగా వైద్యం అంటే వృత్తిగా కాకుండా మనుషుల్ని అందరు దేవుళ్ళతో సమానమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ ల మండల అధ్యక్షులు శ్రీశైలం, టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు కర్రె సుదర్శన్, వెంకటేష్, మెడికల్ ఆఫీసర్ ఆసియా బేగం, ఆయుష్ ,డాక్టర్ మంజుశ్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యేకు ఎంపీపీ ఆహ్వానం

**ఆత్మకూర్ జులై 01 ప్రభాతవార్త :** ఈ నెల నాలుగున ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం కొనసాగును నేపథ్యంలో సమావేశానికి హాజరై ఆత్మకూర్ పట్టణ అభివృద్ధికి సహకరించాల్సిందిగా ఆత్మకూరు ఎంపీపీ బంగారు శ్రీనివాసులు సోమవారం రోజు మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ నెల నాలుగున ప్రస్తుత పాలకవర్గానికి సంబంధించి కొనసాగుతున్న చివరి సర్వసభ్య సమావేశానికి ప్రత్యేకంగా హాజరై ఆత్మకూరు పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆత్మకూరులో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా వినతిపత్రం సమర్పించినట్లుగా ఎంపీపీ శ్రీనివాసులు వెల్లడించారు. అంతకుముందుగా ఆత్మకూరు వైస్ ఎంపీపీ కోటేశ్వర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వాకిటి ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న ఎంపీపీ శ్రీనివాసులు

# ఆత్మకూరులో భారీ వర్షం అలుముకున్న అంధకారం



ఈదురుగాలులకు ఆత్మకూరులో చెట్లు విరిగి ట్రాన్స్ఫార్మర్ పై పడిన దృశ్యం

**ఆత్మకూర్ జులై 01 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఆదివారం రాత్రి భారీ వర్షం కురియడంతో రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లు ఎక్కడికక్కడే విద్యుత్ స్తంభాలపై పడిపోవడంతో ఆదివారం రాత్రి ఆత్మకూరు పట్టణంలో అంధకారం నెలకొంది. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన వర్షం దాదాపు గంటకు పైగా ఏకధాటిగా కురవడంతో ఈదురుగాలులకు ఎక్కడ చెట్లు అక్కడే నేలకొరిగి పోయాయి ప్రధానంగా పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో, ఆత్మకూరు ప్రధన రహదారిపై చెట్లు విరిగిపడి ట్రాన్స్ఫార్మర్ మీద పడిపోవడంతో విద్యుత్ నిలిచిపోయింది. పట్టణంలో ఒక వృత్తిని భారీ వర్షానికి ఎక్కడికక్కడే నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు కొద్దిపాటి వర్షానికి విద్యుత్‌లో అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి ఈదురు గాలులకు చెట్లు విరిగిపడి విద్యుత్ స్తంభాలపై పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు ఇక్కట్లకు గురయ్యారు. రాబోయే కాలంలో భారీ వర్షాలకు పట్టణంలో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు సిబ్బంది నివారణ చర్యలు చేపట్టాల్సిందిగా పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దయాకర్‌రెడ్డికి ఘన నివాళి



దయాకర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**మక్తల్,జులై 01 ప్రభాతవార్త :** మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం చిన్నచింతకుంటలో జరిగిన సంతాప సభకు మక్తల్ మండలంలోని ఆయన అభిమానులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికై దయాకర్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిదని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, బలరాంరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గుడిగండ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, కర్నిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ



శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 01 ప్రభాతవార్త :** రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారాహిల్స్, హైదరాబాద్ నందు నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ 10 నెలల ఉచిత శిక్షణకు, ఉమ్మడి జిల్లాలో గల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అభ్యర్థులు వెబ్‌సైట్ హెచ్‌టిటిపి//టిఎస్ఎస్‌స్టడీసర్కిల్.కో.ఇన్ నందు తేది: 10.07.2024లోపు ఆన్‌లైన్ దరఖాస్తులను చేసుకోవాలని జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ తెలిపారు. ఈ శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి రాత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. అభ్యర్థులు జనరల్/ప్రొఫెషనల్ డిగ్రీలో ఉత్తీర్ణులై, వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3.00 లక్షలకు మించరాదని తెలిపారు. ప్రవేశ పరీక్ష హైదరాబాద్‌లో తేది: 21.07.2024న ఉదయం 10.30 గం.లనుండి మధ్యాహ్నం 1.30 గం.ల వరకు ఉంటుందని, అదే విధంగా ప్రవేశ పరీక్ష పేపర్ కేవలం ఇంగ్లీష్ మీడియంలో మాత్రమే 300ల మార్కులకు (నెగెటివ్ మార్కింగ్ పద్ధతి) నిర్వహిస్తారని, అభ్యర్థులకు వచ్చిన మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతి అనగా ఎస్సీలకు 75%, ఎస్టీలకు 10%, బిసిలకు 15% ప్రకారం ఎంపిక చేస్తారని, మొత్తంగా అమ్మాయిలకు 33.33% సీట్లు రిజర్వ్ అయి ఉంటాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారా హిల్సలో 10 నెలల పాటు సివిల్స్ సి సాట్ శిక్షణ ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు నోటిఫికేషన్‌ను వెబ్‌సైట్ హెచ్‌టిటిపి//టిఎస్ఎస్‌స్టడీసర్కిల్. కో.ఇన్ లో చూడొచ్చు. ఇతర వివరాలకు 040 23546552, 9885929862, 8977340006 నంబర్‌ను సంప్రదించగలరని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## పజావాణి ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు నిర్లక్ష్యం చెయ్యొద్దు...!

మొదటి పేజీ తరువాయి భాగం..

పంపించాలని సూచించారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాటళ్ళు పిల్లలకు అనారోగ్యం వస్తే తక్షణ ఉపశమనానికి అవసరమైన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ముందుగానే సరఫరా చేయాలని వైద్య అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్,మున్సిపల్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, విద్య సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో బాధితులకు అండగా ఉండాలి

• జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

**గద్వాల ప్రతినిధి జులై 1 ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై బాధితుల నుండి వచ్చిన 16 అర్జిలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధి లో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీసుఅధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయంజరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగంకలిగించే వారి పట్ల, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలపట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులలో భూమి అక్రమణకు సంబంధించి 8ఫిర్యాదులుఇంటిని ఇతరులు అక్రమించడం గురించి 3 ఫిర్యాదులు పంటను ధ్వంసం చేయడం గురించి 1ఫిర్యాదు, ఇంటి ప్రక్కను ప్లాట్ లో మురుగు నీరు నింపడం గురించి 1 ఫిర్యాదు. వడ్డే పల్లిలోని 3వ వార్డులో ప్లాట్లు వేసుకుని వేసిన వెంచర్ లో వసతులు కల్పిం చకపోవడం గురించి 1 ఫిర్యాదు ఇతర అంశాలకు సంబంధించి 2 ఫిర్యాదులు రావడం జరిగింది.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**మక్తల్, జులై 01 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో సోమవారం మక్తల్ పట్టణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయ వంతమైంది. ఈసందర్భంగా కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో మొత్తం 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 60మందికి కంటి పొరల్లో సమస్యలు ఉన్నట్లుగా గుర్తించి వారిని కంటి శస్త్ర చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్‌కు ప్రత్యేక వాహ నంలో తరలించారు. అనంతరం జాతీయ వైద్యుల దినోత్స వం సందర్భంగా కంటివైద్య నిపుణులు డా.ప్రమోద్‌ను లయన్స్‌క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో శాలువాకప్పి సత్కరించారు. కార్యక్రమంలోలయన్స్‌క్లబ్ అధ్యక్షులు బి. అంబదాస్‌రావు, అను గొండ శ్రీనివాసులు, ఎం.వాదిరాజ్, అంజన్‌ప్రసాద్, డివిచారి, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యులకు ఘనంగా సన్మానం



**మక్తల్, జులై01 ప్రభాతవార్త:** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం బిజెపి ఆధ్వర్యంలో మక్తల్‌లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాచ్‌వార్ ఎంపిటిసి సభ్యులు జి.బలరాంరెడ్డి మాట్లాడుతూ మక్తల్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యులు అందిస్తున్న సేవలు ఎనలేనివి అన్నారు. ప్రతి వైద్యుడు దేవునితో సమానమని అందుకే ప్రతి ఒక్కరు వైద్యులను గౌరవించి, వారితో మరిన్ని సేవలను పొందాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యులు విరోజ, మల్లికార్జున్, శ్రీలత, నవీన, వినోద్, సమీనా వెంకటరమణ, సుమన తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో దేవరింటి నరసింహారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

◆ బిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ



ప్రభుత్వ ఆదేశాలను అనుసరించడం లేదని ప్రశ్నిస్తున్న బిఎస్‌ఎఫ్ నాయకులు

**బిజినపల్లి, జులై 01 ప్రభాతవార్త:** బిజనపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ డిమాండ్ చేశారు. జిఓ నం.1 ప్రకారం పేరెంట్స్ కమిటి ఉండాలని, యాజమాన్యం, పేరెంట్స్‌కలిసి ఫీజులు నిర్ణయించాలని కానీ ఏ ప్రైవేట్ పాఠశాలలో అలా జరగడం లేదని, ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యం అని పేర్కొన్నారు. అన్నిటి కంటే ముఖ్యంగా టెట్ క్వాలిఫై అయిన టీచర్లు మాత్రమే ప్రైవేట్ పాఠశాలల్లో పాఠాలు బోధించాలనే నిబంధన ఉన్న, ఎంఎంఎస్ స్కూల్‌లో అమలు కావడం లేదని తీవ్రంగా విమర్శించారు. ఎంఎంఎస్ స్కూల్‌లో విద్యాహక్కు చట్టం 2009 అమలు జాడే లేదని వివరించారు. నిబంధనలకు విరుద్దంగా అపెక్స్ ప్రైవేట్ పబ్లికేషన్‌కి చెందిన పాఠ్యపుస్తకాలు అమ్ముతూ, విద్యార్థుల తల్లిదండ్రులనుండి ఫీజులు ఇష్టారీతిన వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. తదనంతరం మండల విద్యా శాఖాధికారి కార్యాలయంలో ఫిర్యాదు పత్రం అందజేశారు. ప్రభుత్వ నిబందనలకు విరుద్ధంగా పనిచేసే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, ఉపాధ్యక్షులు పరశురామ్, బిజినపల్లి మండల అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, బిఎస్‌ఎఫ్ నాయకులు శేఖర్, మల్లేష్ పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**మాగనూరు, జులై 01 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నేడు వివిధ గ్రామాలకు చెందిన 49 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లను కన్న ప్రతి తల్లి దండ్రులు భయపడకుండా గుండెలమీద చేయి వేసుకుని ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను అందించడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం ప్రజల వద్దకు చేరాలని నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం ఎమ్మె ల్యే కృషి చేస్తానని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిపి శ్యామల, చెన్నప్ప, జడ్పీటిసి వెంకటయ్య, తహసిల్దార్, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- దుర్గంధభరితమైన మురుగు కాలువను చూసి అధికారులపై ఆగ్రహం
- సీజనల్ వ్యాధుల నుండి ప్రజల ఆరోగ్యం కాపాడుకుందాం..
- వెంటనే నిర్మాణం పనులు చేపట్టాలని ఆదేశం



వసతి గృహ పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, జులై 01 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో ఉన్న బాలికల వసతి గృహాన్ని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న విద్యార్థినిల బాగోగులు అడిగి తెలుసుకుని వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మీకు ప్రభుత్వం నుంచి వచ్చిన వసతులను, పుస్తకాలను, సరైన భోజనాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి విద్యార్థినిలంతా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేశారు. అక్కడున్న భోజనాన్ని వంటలను వసతులను సరిగ్గా ఉన్నాయా లేదా అని కనుక్కున్నారు. వసతి గృహానికి వెనకాల, కూరగాయల మార్కెట్‌కు మధ్య లో ఉన్న మురుగు కాలువను సందర్శించారు. అక్కడ నుంచి దుర్గందం రావడంతో ఆగ్రహానికి గురై అధికారులకు ఫోన్‌ద్వారా మాట్లాడి ఆ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధత అధికారులకు సమాచారాన్ని ఇచ్చి చర్య తీసుకోవాలని అన్నారు. వెంటనే అక్కడ కావాల్సిన మురుగునీటి కాలువకు డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణం కొరకు సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అక్కడ పందులు స్వైర విహారం చేస్తూ, అన్ని కుళ్ళిపోయిన కూరగాయలు, ప్లాస్టిక్ కాగితాలు ఆ డ్రైనేజీలో వేయడం వల్ల దుర్గంధం వచ్చి రోగాలకు కారకమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే చర్య తీసుకుని వీలైనంత త్వరగా ఈ డ్రైనేజీ నిర్మాణం, సిసి రోడ్డు కూడా నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మక్తల్‌లో మూలమూలన ఎక్కడ డ్రైనేజీలు ఉన్నా వాటన్నింటిని కూడా సమూలంగా నిర్మూలించి అక్కడ కావలసిన నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. వర్షాకాలం ప్రభావం ఉండడం వల్ల పట్టణంలోని ప్రతి డ్రైనేజీలను కూడా క్లీన్‌గా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

# మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం..

– నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి



గొడుగు భాస్కర్‌ను పరామర్శిస్తున్న , మృతదేహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై01 ప్రభాతవార్త:** వనపట్ల గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి మట్టిమిద్దె కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం విషాధకరమైన సంఘటన అని, మృతుల కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ నుంచి హుటాహుటిన జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి చేరుకొని కుటుంబాన్ని పరామర్శించారు. గొడుగు భాస్కర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తిమ్మాజిపేట సంఘటన మరువక ముందే వనపట్ల గ్రామంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం దారుణమని, విధి వైపరీత్యంలో తప్పించుకోలేమన్నారు. మృతుల దహన సంస్కారాలకు రూ.20వేలకు సొంతంగా ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం తరుపున జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో చర్చించి మృతదేహానికి రూ.4లక్షల చొప్పున పరిహారం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు వారిని అన్ని విధాల ఆదుకుంటానని తెలిపారు. గ్రామాల్లో అనేక ఇండ్లు వర్షాలకు కూలడానికి సిద్ధంగా ఉన్నాయని, అధికారులు అలాంటి ఇండ్లను గుర్తించి ప్రమాదాలు చోటు చేసుకోక ముందే చర్యలు తీసుకోవాలన్నారు.

# మృతుల కుటుంబాలకు రూ.4లక్షల నష్ట పరిహారం

– నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



భాస్కర్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 01 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని వనపట్లలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మట్టి ఇంటి పైకప్పు కూలి ఒకే కుటుంబానికి చెందిన తల్లి, పిల్లలు నలుగురు మృతి చెందగా, నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబ యాజమాని భాస్కర్‌ను జిల్లా కలెక్టర బదావత్ సంతోష్ సోమవారం పరామర్శించారు. భాస్కర్‌ను ఘటన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం భాస్కర్ ఆరోగ్య వివరాలనుఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపట్ల గ్రామానికి చెందిన భాస్కర్ భార్య పద్మ, ఇద్దరు కుమార్తెలు వసంత, పుష్ప, కుమారుడు విక్కిలు ఆదివారం కురిసిన వర్షానికి అర్ధరాత్రి ఇంటిపైకప్పు కూలి అక్కడికి అక్కడే మృతి చెందారని, కుటుంబ యాజమాని భాస్కర్ గాయాలతోనాగర్‌కర్నూల్ జిల్లాఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పరంగా మృతులకు రూ.4లక్షల నష్ట పరిహారాన్ని అందించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. భాస్కర్‌కు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి, ఆసుపత్రిలో మరమ్మత్తులకు కావాల్సిన వివరాలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, ఇతర వైద్యులు, ఆర్డీఓ, తహసీల్దార్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలు దేశానికి ప్రమాదకరం

◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ◆ సిపిఎం శిక్షణ తరగతులకు హాజరైన జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

**అమరచింత జులై 01 ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాలు దేశానికి ప్రమాదకరంగా ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జాన్ వెస్లీ అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో మత్స్యకార్మిక భవనంలో ఏర్పాటు చేసిన సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ , తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి బొగ్గు గనిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ రంగ సంస్థలకు అప్పజెప్పడానికి వేలంపాట వేస్తున్నారని తెలంగాణ రాష్ట్రానికి చెందిన కిషన్‌రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన కిషన్‌రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా పనిచేస్తూ తెలంగాణలో ఉన్న ప్రైవేట్ సంస్థలకు కార్పొట్ శక్తులకు అప్పజెప్పడానికి పూనుకుందని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి లబ్ది పొందడానికి దేశంలో రామాలయాన్ని ఆగమేఘాలమీద నిర్మిస్తే చిన్నపాటి వర్షానికి రామాలయం గుడి వర్షపు నీటితో నిండిపోయిందని ఆయన అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అవలంబిస్తున్న విధానాలను మేధావులు వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ బాధ్యులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రైతులకు రుణమాఫీ తోపాటు గోల్డ్ లోనూ మాఫీ చేయాలని , వృద్దాప పెన్షన్లు ఇవ్వాలని రైతు భరోసాకు బడ్జెట్ కేటాయించి రైతులకు రైతు భరోసా వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి మాట నిలుపుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన లక్ష్యం అవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బి. వెంకటేష్, ఆర్ఎన్ రమేష్, ఎస్ అజయ్, ఎస్ రాజు, బుచ్చన్న, శ్యాంసుందర్, విష్ణు, అనంతమ్మ, వెంకటేష్, రవి, రాఘవ, చంటి తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు పోగొట్టుకుంటే తక్షణమే 1930 కాల్ చెయాలి



నర్సింగ్ కాలేజ్ పిల్లలకు అవగాహన కల్పిస్తున్న డిస్పీ రత్నం

**వనపర్తి ప్రతినిధి జులై 01 ప్రభాతవార్త:** మానవ అక్రమ రవాణా నిరోధక విభాగము ఎహెచ్‌టియు షి టీమ్ , భరోసా సెంటర్ వనపర్తి జిల్లా వారు వనపర్తి నర్సింగ్ కాలేజ్ లో సైబర్ క్రైమ్, షి టీమ్, భరోసా సెంటర్, ఎహెచ్‌టీయు యొక్క కార్యకలాపాలు, ఈవ్–టీసింగ్ గురించి, మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ, సైబర్ నేరాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం సైబర్ క్రైమ్ డిఎస్పీ రత్నం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ (బిఎన్ఎస్, బిఎస్ఎస్ఎస్, బిఎస్ఎ) అమలులోకి వచ్చాయని విద్యార్థులకు తెలియజేశారు. షీ టీం అంటే ఏమిటీ ? ఇది ఎలా పని చేస్తుంది ? షీ టీం ను ఎలా సంప్రదించాలి, యు టీజింగ్ , హ్యుమాన్ ట్రాఫిక్ కింగ్, ఉమెన్ హెల్ప్ డెస్క్‌లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్టు సిస్టం, బాల్య వివాహాలు బాల కార్మికులు సరిహద్దు కార్మికులు ఇంటర్నెట్ భద్రత మా చేతుల్లో ఉంది మా సమాచారాన్ని షేర్ చేయవద్దు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవలిసిన రక్షణ, భద్రత కొలత ల గురించి, చిన్నపిల్లలను వెట్టిచాకిరి నుండి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలుచుకోవడానికి బాటలు వేయాలని అని తెలిపినారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫింగ్ యూనిట్ ఎహెచ్‌టియు ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆకతాయిలు వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనావెంటనే మహిళ హెల్ప్ లైన్1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112, సైబర్ క్రైమ్ 1930 నంబర్లకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా కానీఫిర్యాదులు చేయవచ్చే. ఒకవేళ అనుకోకుండా సైబర్ నేరగాల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే తక్షణమే 1930 కు లేదా డైలాగ్ నెంబర్లకు ఫోన్ చేసిపోగొట్టుకున్న విషయము ఫిర్యాదు చేయాలని డిఎస్పీ సూచించారు. తమ అకౌంట్లో డబ్బులు పోయిన 24 గంటల లోపుగా పైన తెలిపిన నెంబర్లకు ఫిర్యాదు చేస్తే పోగోట్టుకున్న డబ్బులు వెనక్కి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. స్మార్ట్‌ఫ్లన్ తీసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎహెచ్‌టియు ఎస్సై అంజద్, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఝాన్సి, ఉపాధ్యాయులు, భరోసా సెంటర్ సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణం.. కమనీయం

హరినామస్మరణతో మార్మోగిన ఆనందగిరి కొండ



**బిజినపల్లి, జులై 01 ప్రభాతవార్త:** ఆనందగిరి శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం శ్రీవారి కళ్యాణ మహోత్సవం హరి నామస్మరణతో మారుమోగింది. శ్రీ ఆనందగిరి గోదా సమేత లక్ష్మి వెంకటేశ్వరస్వామి దివ్యకళ్యాణం కనులారా చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. గోవింద నామస్మరణతో ఆనందగిరి కొండ మారుమోగింది. కార్యక్రమంలో భాగంగా ఉదయం గోదా సమేత లక్ష్మి వెంకటేశ్వరస్వామి సుప్రభాతసేవతో ప్రారంభమైన కార్యక్రమం తోమాలసేవ, సహస్రనామార్చన, తిరుమంజన సేవ, హోమ బలి హరణ సమర్పణ జరిగింది. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగ అలంకరించి వేద పండితులు విజయ రాఘవాచారి శేషాచారి వెంకటరమణా చార్యులు మంత్రోచ్చారణ మధ్య స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యా వచనం, రక్షా బంధనం యజ్ఞోపవీతధారణ, మధుపర్కం, కన్యాదానం, మాంగళ్యధారణం, మాలమార్పిడి, తలంబ్రాలు, వాహన మయూరం, ఆశీర్వాదం, తీర్థప్రసాదాల గోష్టి, వేదమంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేకంగా నిర్వ హించారు. మహా హారతితో కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వ హించారు. శ్రీవారి కళ్యాణంలో భక్తులు భక్తి పారవశ్యంతో తరించారు. శ్రీవారి కళ్యాణంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పాల్గొన్నారు. జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ వ్యవస్థాపకులు శివప్రసాద్‌జీ ఆలయ కమిటి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైద్యుల సేవలు వెలకట్టలేనివి

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సన్మానం

**మక్తల్ టౌన్, జులై 01 ప్రభాతవార్త:** వైద్యుల సేవలు వెలకట్టలేనివి అని తెలంగాణ స్టేట్ ప్రైవేట్ నర్సింగ్ హోం స్టాఫ్ నర్సు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాబూమియా అన్నారు. మక్తల్ పట్టణంలోని అతిథి గృహంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డిఎంహెచ్‌ఓ డా. సౌభాగ్యలక్ష్మితో పాటుఇతర వైద్యులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్య వసర సమయాల్లో ప్రజల శారీరక సమస్యలను నయం చేసే వైద్యులు దైవంతో సమానమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులుపునర్జన్మ ఇస్తారని అన్నారు. ప్రముఖ వైద్యులు, పశ్చిమ బెంగాల్ తొలి ముఖ్యమంత్రి డా. బిపిన్ చంద్రరాయ్ జయంతిసందర్భంగా ప్రతిఏటా జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారతరత్న పురస్కారం అందుకున్నారని ఆయన జయంతి, వర్థంతి జులై 1నే అన్నారు. కార్యక్రమంలో వైద్యులు డా.పార్వతి, డా.శ్రీరామ్, డా. శ్రీకాంత్, డా.ప్రాణేశ్, డా. శ్రీధర్‌రెడ్డి, డా.రాము, డా.రాజేశ్‌గౌడ్, డా. శ్రీనివాస్‌రెరెడ్డి, డా. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభిప్రాయ సేకరణ కోసమే రైతులతో సమావేశాలు

**అయిజ జులై1 ప్రభాతవార్త:** రైతు భరోసా పథకం అమలుపై ప్రభుత్వం రైతుల నుంచే అభిప్రాయాలు స్వీకరించి విధి విధానాలు ఖరారు చేసేందుకే సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్ అన్నారు. సోమవారం నాడు అయిజ సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రైతుల సర్వసభ్య సమావేశానికి చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ మాట్లాడుతూ గతంలోవ్యవసాయేతర భూములకు, గుట్టలు, కొండలు ఉన్న పొలాలకు ప్లాట్లు వేసిన వాటికి సైతం రైతు బంధు ఇచ్చినట్లు వచ్చిన ఆరోపణ దృష్ట్యా నేరుగా రైతులతోనే సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి అభిప్రాయ సేకరణచేసి అనంతరమే నిధుల విడుదలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వాస్తవానికి వ్యవసాయం చేసే రైతుకే అది రైతు గాని లేదా కౌలుదార్‌అయినా పర్వాలేదు వ్యవసాయం చేసేవారికి రైతు భరోసా అందిస్తే అందరూ హర్షిస్తారు. వ్యవసాయమే చేయని వారికి రైతు బంధు నిధులు వారి అకౌంట్లో వేయడంలో అర్థమే లేదన్నారు. సభకు హాజరైన మెజార్టీ రైతులు 10 ఎకరాలు వరకు రైతు భరోసా ఇస్తే మంచిదని, పెద్ద రైతులకు, వ్యవసాయం చేయని రైతులకు రైతు భరోసా ఇస్తే పథకం దుర్వినియోగం అయినట్లేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రర్ మహేశ్, మండల వ్యవసాయఅధికారి శంకర్ లాల్, సింగిల్ విండో డైరెక్టర్లు ఉసేని, రాజు, భీమన్న, వివిధ గ్రామాల నుంచి రైతులు హాజరయ్యారు.

## డిఎస్‌సి వాయిదా వేసి ఖాళీల సంఖ్య పెంచాలి

**ఇటిక్యాల జులై1 ప్రభాతవార్త:** డీఎస్సీని వాయిదా వేసి సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఎన్నో సంవత్సరాల నుండి ఆర్థిక పరిస్థితులను కూడా లెక్క చేయకుండా కుటుంబాలకు దూరంగా ఉండి కష్టపడుతూ ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న తరుణంలో గత ప్రభుత్వాలు చేసిన మాదిరే ఈ ప్రభుత్వం కూడా కొనసాగించడానికి సిద్ధమైందని అధికారంలోకి రాకముందు ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను వాడుకుంటారని అధికారం వచ్చాక వాటిని మర్చిపోతాయని విమర్శించారు. ప్రభుత్వం డీఎస్సీ వాయిదా వేసి పోస్టుల సంఖ్య పెంచాలని తక్కువ సమయంలో తక్కువ పోస్టుల వల్ల నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారనిసమయం తక్కువఉండడం వల్లప్రిపరేషన్‌కి ఇబ్బందిగా మారిందని రెండు లేదా మూడు నెలలు వాయిదా వేసి పోస్టులు ఇంకా పెంచాల్సిన అవసరం ఉందని, లేనిచో పోటి పడే నిరుద్యోగాలు నిరాశ, నిస్పృహలకు లోనవుతారని కొన్ని జిల్లాలో కొన్ని సబ్జెక్టులకు సున్నా ఖాళీలు చూపిస్తున్నాయని, కొన్ని జిల్లాలో ఒకటి లేదారెండు ఖాళీలు ఉన్నాయని, ఇది మెగా డిఎస్‌సి కాదుదగా డిఎస్‌సిఅని ప్రభుత్వాన్ని విమర్శించారు. డిఎస్‌సిపై పునరాలోచించాలని ప్రిపేర్ కావడానికి తగినంత సమయం ఇవ్వాలనిసామాజిక విప్లవకారుడు డా.ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## డ్రైవర్లకు డ్రైవర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

**గద్వాల ప్రతినిధి జులై1 ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికుల తరహాలో డ్రైవర్లకు డ్రైవర్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి డిమాండు చేశారు. ఎఐఆర్టీ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం వైయస్సార్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ల కోసం భవన నిర్మాణ కార్మికుల తరహాలో సమగ్ర చట్టం తీసుకువచ్చి రవాణా రంగ కార్మికులకు న్యాయం చేయాలని భారత న్యాయ సంహిత చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కార్మికుల పొట్టను కొట్టే ఇటువంటి చట్టాన్ని వెంటనే వెనకకు తీసుకోవాలని డిమాండు చేశారు. హిట్ అండ్ రన్ కేసులో కార్మికులను జైలు పాలు చేసే ఇటువంటి చట్టాల ద్వారా రవాణా రంగం పూర్తిగా స్తంభించే అవకాశం ఉందని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను మొత్తం నడిపించే రవాణా రంగ కార్మికులకు భారత న్యాయ సంహిత 2023 లోని హిట్ అండ్ రన్ సెక్షన్ 106(1) ను అమలు చేయకూడదని డిమాండు చేశారు. ప్రమాదానికి గల కారణాలను పరిశీలించిన తర్వాతే చట్టపరమైన చర్యలు తీసుకునే ప్రక్రియను దారీ తీసే విధంగా చట్టాన్ని మార్చాలని అన్నారు. దశాబ్దాల నుండి రవాణా రంగ కార్మికులు తీవ్ర శ్రమ దోపిడికి గురవుతున్నారని వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇప్పుడు ఉన్న ఉపాధిని కూడా కొట్టే ప్రయత్నాలు జరుగు తుండడం బాధాకరమన్నారు. చట్టం ప్రకారంవెంటనే జైలు శిక్ష పడే అవకాశం ఉందని విమర్శించారు. అదే సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణంవల్ల ఉపాధికోల్పోయిన రవాణా రంగ కార్మికులకు నెలకు 12 వేల రూపాయలు చెల్లిస్తామని హామి ఇచ్చిందని కానీ ఆ దిశగాఇప్పటికి ప్రభుత్వం చర్యలుతీసుకోకపోవడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో బీఎన్ఎస్ 106(1)ను అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండు చేశారు. కార్మిక సంఘాలతో చర్చిం చిన తర్వాతే హిట్ అండ్‌రన్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లాఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, ముజిబ్‌రాజేశ్, రాజేందర్, వెంకటేశ్ ఆటో తుఫాన్, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

**వెల్దండ, జులై 01 ప్రభాతవార్త:** వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామానికి చెందిన పోలే జంగయ్య ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బాధితుడు పోలే జంగయ్యను సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ మామ దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వినతి

**వెల్దండ, జూలై 01 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని త్వరితగతిన ఏర్పాటు చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి మండలంలో అనువైన స్థలం ఉందని, యూనివర్సిటీ ఏర్పాటుతో నిరుద్యోగ యువతీ, యువకులకు అనుకూలంగా ఉంటుందని, ఈ ప్రాంతంఅందరికి అనువుగా అందు బాటులో ఉంటుందని, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఇక్కడే ఏర్పాటు చేయాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మాజీఎంపీటీసీ జంగయ్యయాదవ్, బాలస్వామి, శ్రీశైలం ముదిరాజ్, శశిధర్‌రెడ్డి, శ్రీనివాసాచారి, అంతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఫోన్‌పే, గూగుల్‌పేలలో కరెంటు బిల్లులు కట్టరాదు

**రాజాపూర్, జులై 01 ప్రభాతవార్త:** తెలంగాణలోని విద్యుత్ వినియోగదారులకు టీజీఎస్పీడిసిఎల్ కీలక రిక్వెస్‌న చేసిందని కరెంటు బిల్లులు టీజీఎస్పీడీసీఎల్ వెబ్‌సైట్ లేదా టీజీఎస్పీడిసిఎల్ మొబైల్ యాప్‌లలో మాత్రమే చెల్లించాలని రాజాపూర్ మండల విద్యుత్ శాఖ ఏఈ సుజాత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్బీఐ ఆదేశాల ప్రకారం, సర్వీస్ ప్రొవైడర్లు అనగా, ఫోన్‌పే, గూగుల్‌పే, అమెజాన్‌పే, పేటీఎం బ్యాంకులు జులై 1 నుంచి టీజీఎస్పీ డిసి ఎల్‌కు సంబంధించిన విద్యుత్ బిల్లులను అంగీకరించడం నిలిపివేశాయని ఆమె తెలిపారు. వినియోగదారులందరూ దయచేసి టీజీఎస్పీడిసిఎల్ వెబ్‌సైట్ లేదా టీజీఎస్పీడిసిఎల్ మొబైల్ యాప్ ద్వారా నెలవారి కరెంటు బిల్లు చెల్లింపులను చేయవలసిందిగా ఆమె కోరారు. గతంలో ఈ విద్యుత్ బిల్లులు గ్రామాల్లోని కరెంటు ఆఫీస్‌కు వెళ్లి చెల్లించేవారని, తర్వాత ఈసేవ, మీసేవలు అందు బాటులోకి వచ్చాక ఆన్‌లైన్ సెంటర్లకు వెళ్లి చెల్లించడం మొదలు పెట్టారన్నారు. టెక్నాలజీ మరింత పెరిగాక ఆన్‌లైన్ సర్వీస్ ప్రొవైడర్లు అందుబాటులోకి వచ్చాయని, ఇప్పుడు విద్యుత్ బిల్లులు సహా ఇతర బిల్లులు ఇంటివద్ద నుంచే చెల్లించే సదుపాయం ఉందన్నారు. ఇటీవల సవరించిన ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌సర్వీస్ ప్రొవైడర్లు విద్యుత్‌బిల్లులుఅంగీకరించడం నిలిపివేశాయని దీంతో ఇప్పటినుంచి విద్యుత్ బిల్లును కేవలం విద్యుత్ శాఖకు చెందిన యాప్‌ల ద్వారా లేదా నేరుగా విద్యుత్ శాఖకు చెందిన ఆఫీస్‌ల వద్ద మాత్రమే చెల్లించాలని విద్యుత్ శాఖ ఏఈ సుజాత కోరారు.

## రూ. 30 వేల చెక్కు అందజేసిన ఎస్పీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 01 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నుండి పోలీస్ సిబ్బందికి (సభ్యత్వము కలిగిన సిబ్బంది) ప్రతినెల జీతం నుండి కో ఆపరేటివ్ ఎంప్లాయ్ బెనిఫిట్ నిమిత్తం 50 రూపాయల చొప్పున రికవరీ చేయబడుతుంది. సభ్యత్వం కలిగిన సిబ్బంది ఎవరైనా ఆకస్మాత్తుగా చనిపోతే వారికి సొసైటీ నుండి రూ. 30 వేల ఆర్థిక సహాయం అందజేస్తారు. ఇందులో భాగంగా కొద్ది రోజుల క్రితం చెన్నకేశవులు హెడ్ కానిస్టేబుల్ 90, కోదండపూర్ పోలీస్ స్టేషన్ గద్వాల జిల్లాలో చనిపోగా చెన్నకేశవులు సతీమణికి సోమవారం రూ. 30 వేల చెక్కును కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నుండి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు మహబూబ్‌నగరన ఎస్పీ జానకి అందజేశారు. కార్య క్రమంలో జిల్లా పోలీస్ సంఘ అధ్యక్షుడు వెంకటయ్య, కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సెక్రెటరీ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

## కౌకుంట్లలో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు

**దేవరకద్ర, జూన్ 01 ప్రభాతవార్త:** కౌకుంట్లలో సోమవారం ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశే ఖర్, కంప్యూటర్ ఆపరేటర్ శంకర్, నాయకులు కిషన్‌రావు, అంజనేయులు, నరేశ్, రవీందర్‌రెడ్డి, మహేశ్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసమే రైతు బంధు

**భూత్పూర్, జులై1, ప్రభాతవార్త:** తెలంగాణలోని అందరి రైతుల సంక్షేమం కోసమే రైతుబంధు, రైతుభరోసా పథకాలు ఉద్దేశించబడ్డాయని, రైతులందరూ ఈ పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని భూత్పూర్ సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం భూత్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో రైతులు, ప్రజాప్రతి నిధుల తో జిల్లా వ్యవసాయశాఖ, పీఏసీ ఎస్‌లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన అభిప్రాయాల సేకరణ ప్రత్యేక సమా వేశంలో సింగిల్ విండో చైర్మన్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల నుంచి సేకరిం చిన అభిప్రాయాల్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపి తద్వారా పథకాలు అమలు దిశగా ప్రభుత్వం అడుగేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవ సాయాధి కారి బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలను నివారిం చేందుకు రైతు బంధు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని రైతు భరోసాగా మార్చేందుకు, విధి విధానాల్ని రూపొందించేందుకు జిల్లాల్లోని ప్రతి సొసైటీ ద్వారా అభిప్రాయ సేకరణ చేసేందుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందిన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మురళి ధర్, మానిటరింగ్ అధికారి సాదత్‌తో పాటు పీఏసీఎస్ డైరెక్టర్లు గడ్డం రాములు, పుల్లయ్యతో పాటు రైతులు బోరింగ్ నర్సింహులు, సత్తూర్ తిరుపతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రాధాన్యతనివ్వాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 01 ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా రైతులను ఆదుకునేందుకు అధిక ప్రాధాన్యతనిస్తూ సహకార సంఘాలు, రాజకీ య నాయకులు కలిసికట్టుగా కృషి చేస్తే ప్రభుత్వ లక్ష్యాలు నేరవేరుతాయని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సింగిల విండో కార్యాలయ సమావేశ మందిరంలో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని, త్వర లోనే రూ. 2లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతుల సమస్యల పరిష్కరిస్తామని, ఇచ్చిన హామీని నేరవేర్చేందుకు ప్రభుత్వం కార్య చరణ చేపట్టిందని, వ్యవసాయానికి కావాల్సిన ఎరువులు, విత్తనాలను సకాల ంలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గత ప్రభు త్వం రైతులను నిర్లక్ష్యం చేయడం వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షభంలో ఉండేదనిఅన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిసన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్లు, రైతులు ఉన్నారు.

## అందరికి అందుబాటులో ఉంటా : జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 01 ప్రభాతవార్త:** అందరికి ఎల్లప్పుడు అందు బాటులో ఉంటానని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ వెల్లడించారు. జిల్లాకు కొత్తగా వచ్చిన సందర్భంగా నాగర్‌కర్నూల్ ప్రెస్‌క్లబ్ (జర్నలిస్టు సంఘం) ఆధ్వ ర్యంలో జర్నలిస్టులు జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని, తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి యేడాది లాగే ఈ యేడాది కూడా జర్న లిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించే అంశంలో సర్క్యూ లర్ జారీ చేయాలని జర్నలిస్టులు కలెక్టర్‌ను కోరగా, అందుకు కలెక్టర్ సాను కూలంగా స్పందించారు. డీఈఓతో మాట్లాడి సర్క్యులర్ జారీ చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు కలెక్టర్‌కు జర్నలిస్టులు పుష్పగుచ్ఛం అందించి నూతనంగా విచ్చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పుట్టపాగ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కందికొండ మోహన్, సహాయ కార్యదర్శి తిప్పర్తి విజయ్, సీనియర్ జర్నలిస్టులు కిశోర్, మహమ్మద్ దర్వేష్, కొండకింది మాధవరెడ్డి, ఎండీ. నజీర్ అహ్మెద్, ఎండీ. దస్తగిరి, రాంబాబు, ఎస్.ఎస్. బాబు, శివ, శ్యాం, దశరథం, భరత్, విజయ భాస్క ర్, సహదేవుడు, వెంకట్‌రెడ్డి, ప్రసాద్, నేతాజీగౌడ్, కేశవ్, జయన్న, సైదులు, సురేష్ వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

**లింగాల, జులై 01 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద అందించే సాయం కేవలం సాగు భూములకు మాత్రమే వర్తింపజేయాలని పలువురు రైతు లు, అధికారులకు తెలిపారు. సోమవారం లింగాల మండల కేంద్రంలోని సింగి ల్‌విండో చైర్మన్ జంబుల ఆనంద్‌రెడ్డి అధ్యక్షతన రైతు భరోసా సమావేశం నిర్వ హించారు. రైతు భరోసా సాయం అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎక్కువ మెజార్టీ రైతులు 10 ఎకరాల రైతులకు మాత్రమే రైతు భరోసా సాయం అందిం చాలని రైతులు అభిప్రాయాలు తెలిపారు. అందులో కూడా సాగు ఎంత చేస్తే అన్ని ఎకరాలకు మాత్రమే అందించాలని సూచించారు. గ్రామాల్లో వెంచర్లు చేసిన వాటికి, ఎకరాలకు ఎకరాలు కొనుగోలు చేసిన ఖాళీగా ఉన్న భూములకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రైతుభరోసా ఇవ్వకూడదని సూచించారు. పడావు గా ఉన్న భూములకు, గుట్టలకు రైతుభరోసా సాయ అందివ్వకూడదని అభిప్రా యాలు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి, ఎంపిపి లింగమ్మ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ వెంకటగిరి, వైస్ ఎంపిపి నారాయణగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్‌లు, రైతులు పాల్గొన్నారు.

## నేడు పిఎసిఎస్ అత్యవసర సర్వసభ్య సమావేశం

**బిజినపల్లి, జులై 01 ప్రభాతవార్త:** బిజినేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో మంగళవారం మధ్యాహ్నం అత్యవసర సర్వసభ్య సమా వేశం నిర్వహిస్తున్నట్లు సీఈఓ రవికుమార్ తెలిపారు. సమావేశంలో రైతు భరోసా పథకంలో రైతు భాగస్వామ్యం, రైతుల సలహాలు, సూచనలు తీసుకు నేందుకుఈ అత్యవసర సర్వసభ్య సమావేశం (మహాజన సభ) నిర్వహిస్తున్నట్లు వివరించారు. పిఎసిఎస్ మండల అధ్యక్షులు నాయినోళ్ళ బారాజుగౌడ్, జిల్లా సహకార అధికారి రఘునాథరావు హాజరవుతున్నట్లు తెలిపారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

**-రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు**



జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలతో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 01 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ వ్యవస్థలను పటిష్టం చేసేలా నిధులు ఇచ్చి బలోపేతం చేస్తేనే వాటికి సార్థకత ఉంటుం దని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణా రావు అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలోని డీకేఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సభ్యుల వీడ్కోలు సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల్లో జిల్లా పరిషత్ నిధులు లేకుండానే కొనసాగిందని, పేద ప్రజలకు సేవ చేయాలనే తపనతో సభ్యులు ఉన్న నిధులతో అధికారం లేకుండా ఐదు సంవత్సరాల కాలం ముగిసిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలతో ఎనుకున్న వ్యవస్థలో కీలకంగా పనిచేయాలంటే అందుకు తగినట్లు అధికారాలు, నిధులు ఉండా లని, ప్రజా ప్రభుత్వంలో ఇవి ఉండేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. కేరళ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ వ్యవస్థ ఎంతో పటిష్టంగా కొనసాగుతుందని, గ్రామంలో పేదలకు ఇండ్లు లేకపోతే గ్రామ పంచాయతీ ద్వారా ఇండ్లు నిర్మించి నెలసరి ఈఎం ఐలను గ్రామ పంచాయతీ చెల్లిస్తుందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన అందించే విధంగా ప్రజలకు సేవలందిస్తుందన్నారు. ఈ ప్రభుత్వంలో పారదర్శకత, అవినీతి రహితంగా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ వ్యవస్థలను పటిష్టం చేసేలా నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని తద్వారా తిరిగి ప్రజలకు సేవ చేసే భాగ్యం లభిస్తుందని మంత్రి అకాంక్షించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఎంపీటీసీలు, జెడ్పీ టీసీలకు అత్యంత గౌరవ మర్యాదాలు, ప్రజా ప్రతినిధులకు నిధులు ఇచ్చే విధంగా చూస్తామన్నారు. నల్లమల్లను టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధులుఅయిన ఎంపీటీసీలకు, జెడ్పీటీసీలకు గౌరవ మర్యాదాలు ఉండేలా కృషి చేస్తామన్నారు. అదే విధంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు గౌరవ మర్యాదాలు, నిధులు కేటాయించేలా అసెంబ్లీ లో చర్చిస్తామని, సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. జెడ్పీ చైర్‌ఎ ర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే జెడ్పీ చైర్‌ఎ ర్సన్‌గా సేవ చేసి భాగ్యాన్ని ఇచ్చిన ఊర్కొండ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాలన సజావగా అందించేందుకు సహ కరించిన జెడ్పీటీసీలకు ధన్యవాదాలు తెలిపారు. జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామ వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని, ప్రజా ప్రభుత్వంలో అలాంటి తప్పులు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యు లు తమ పదవి కాలంలోనే నూతన జెడ్పీ కార్యాలయానికి శంకు స్థాపన చేయాలని, జెడ్పీటీసీలకు, ఎంపీటీసీలకు ప్రత్యేక చాంబ ర్స్‌ను ఏర్పాటు చేయాలని మంత్రిని, శాసనసభ్యులను కోరారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యులను ఎంపీపీ సభ్యులను మంత్రి శాలు వాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ గోపాల్‌నాయక్, జిల్లాలోని ఆయా మండలాల జెడ్పీటీసీలు, ఎంపీ పీలు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# పరిశ్రమలకు సకాలంలో అనుమతులివ్వాలి

**● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రిబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 01 ప్రభాతవార్త:** జిల్లాలో పరిశ్ర మల స్థాపనకు అవసరమైన అనుమతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలో సకాలంలో అందజేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ పారిశ్రామికాభివృద్ధి, పరిశ్రమలకు అందించే ప్రోత్సాహక అంశాలపై జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటి సమావేశంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో టిజి ఐపాస్ ద్వారా జిల్లాలో ఏర్పా టు చేయనున్న పరిశ్రమలకు కావాల్సిన అనుమతులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సత్వరమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా 4 పరిశ్రమలకు, విద్యుత్ శాఖ ద్వారా 1, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ 1, బాయిలర్స్ శాఖ1, పరిశ్రమలకు అనుమతులు నిర్దేశిత సమయం లోగా మంజూరు చేయాలని ఆమె సూచించారు. జిల్లాలో టిప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ ఔత్సాహికులు నెలకొల్పిన సేవా రంగం లో 15 యూనిట్లకు 50 లక్షల 81 వేల 178 రూపాయల పెట్టు బడి రాయితీని కలెక్టర్ మంజూరు చేశారు. ఎస్సీలకురెండు యూని ట్‌లు ఒక ట్రాక్టర్, మిని గూడ్స్ ట్రాలీ ఒక యూనిట్‌కు 4 లక్షల 4 వేల 500 రూపాయలు ఇద్దరు పురుషులకు, ఎస్టీలకు 7 కార్ల కు, ట్రాక్టర్ ట్రాలీలు, రెండు, మినీ క్యారియర్స్ 4 యూనిట్లకు 9 మంది మహిళలకు, నలుగురు పురుషులకు పెట్టుబడి రాయితీ మంజూరు చేశారు. మహిళలకు యూనిట్ కాస్ట్‌లో 45 శాతం, పురుషులకు 35 శాతం పెట్టుబడి రాయితీని కమిటీలో మంజూరు చేశారు. అదేవిధంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇండస్ట్రియల్ పార్కులలో, పరిశ్రమలలో మొక్కలు నాటాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలేపల్లి సెజ్‌లో పరిశ్ర మలకు అవసరమైన నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. పోలే పల్లి సెజ్ చుట్టు అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడ వెంటనే నిర్మాణం చేయాలని ఆదేశించారు. సెజ్‌లోని పరిశ్రమల ద్వారా పారిశ్రామిక వ్యర్థాలను బయటికి రాకుండా శుద్ధికరణ ప్లాంట్‌కు తరలించాలని, ఇందుకుగాను తగు చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆమె ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. బాబూరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కల్వ భాస్కర్, టిఎస్ ఐఐసి మేనేజర్ విజయ్‌కుమార్, భూగర్భ జల వనరులశాఖ డిడిరాజేందర్‌కుమార్, జిల్లాగిరిజన అభివృద్ధి అధికారి చత్రునాయక్, జిల్లాఅగ్నిమాపక అధికారి కిశోర్, కార్మికశాఖ సహాయ కమిషనర్ స్వామి, విద్యుత్ శాఖ డీఈ చంద్రమౌళి, టౌన్ కంట్రీ ప్లానింగ్‌అధికారి శేఖర్, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రఘుకుమార్, ఎస్సీ కార్పోరేష్ ఈడి హరినాథ్‌రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ సహాయ ఇంజనీర్ కె. సాయిదివ్య పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రజాపాలన సాగుతుంది

**కొత్తకోట జులై01 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు సాగుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తకోట మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ గుంత మౌనిక ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు సుభాస్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ, ఎంపీపీ, ఎంపీట ీసీల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్ర మానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, వనపర్తి జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. ముందుగా సుభాస్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని2 లక్షల రుణమాఫీకి మా ప్రభు త్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. మన జిల్లా ముఖ్యమంత్రి కావడం పట్ల మన జిల్లాలకు అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఇంత వరకు ఎంపీటీసీ లుగా పాలించిన సభ్యులను అభినందించారు. అదే విధంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డితో కలిసి సుభాస్‌చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనం తరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందికి బట్ట లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, కో ఆప్షన్ అల్లాబాషా, రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి, బోయజ్, కిసాన్ జిల్లా అధ్యక్షులు బిచుపల్లి, నరేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మీషెక్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, వెంకటేశ్వర్ రెడ్డి, సంధ్య, జగన్, శాంతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు

**వెల్దండ, జులై 01 ప్రభాతవార్త:** చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో రాణిం చాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండలం కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్‌రావు జన్మదినో త్సవం సందర్భంగా కొట్ర జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై రవీందర్‌రావును శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవ ంత్‌రెడ్డి ప్రభుత్వ బడుల బలోపేతం కోసం కృషి చేస్తున్నారని, అనాడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే ఉన్నత హోదాల్లో ఉన్నారని, ప్రభుత్వ బడులను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థులు సమయపాలన పాటించి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని పరీక్షల్లో మంచి ప్రతిభను కనబర్చాలన్నారు. కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, నాయకులు సంజీవ్‌యాదవ్, పర్వత్‌రెడ్డి, జంగయ్యయాదవ్, రాంచంద్రారెడ్డి, కృష్ణ ముది రాజ్, పుల్లయ్య, శ్రీనివాస్‌యాదవ్, రాజశేఖర్, రామస్వామి, శంకర్ నాయక్, పోలే రాజు, అశోక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## దేవరకద్రలో ప్రభుత్వ కార్యాలయాలు, పిహెచ్‌సీలను తనఖీచేసిన కలెక్టర్

**దేవరకద్ర, జూన్ 01 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రభుత్వ కార్యాలయాలు, పిహెచ్‌సీలను తనఖీచేశారు. పిహెచ్‌సీని పరిశీలించి వైద్యుడు శరత్‌చంద్రను అన్ని విషయాలను అడిగి తెలుసుకొన్నారు. పలు సూచనలు ఇచ్చారు. అలాగే యంపీడీఓ, తహశీల్దార్ కార్యాలయాలను కూడ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో యంపీడీఓ శ్రీనివాస్‌రావు, తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖయ్యూమ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ డీకే అరుణ

**గద్వాల ప్రతినిధి జులై1 ప్రభాతవార్త:** గుండెపోటుతో గద్వాల మైనార్టీ నాయకుడు ఖయ్యూమ్ ఆకస్మిక మృతి పట్ల మహ బూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సంతాపం తెలిపారు. హైద రాబాద్ ఏఐజీ ఆసుపత్రిలో ఖయ్యూమ్ మృతదేహాన్ని పరిశీలించి, నివాళులు అర్పించారు. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అనంతరం ఖయ్యూమ్ కుటుంబం సభ్యులకు పరామర్శించి ఓదార్చి, ధైర్యం చెప్పిన డీకే అరుణ ఖయ్యూమ్ ఆకస్మిక మృతి బాధాకరం అన్నారు. ఈ వార్త నన్ను కలిచివేసింది. ఎంపీ డీకే అరుణ అన్నారు. ఖయ్యూమ్ కుటుంబ సభ్యులకు డీకే అరుణ ప్రగాఢ సంతాపం తెలి పారు. వివాదరహితుడుగా అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి ఖయ్యూమ్ మన మధ్య లేడన్న వార్త జీర్ణించుకోలేక పోతున్నాను. ఎంపీ డీకే అరుణ అన్నారు. ఖయ్యూమ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని ఎంపీడీకే అరుణ అన్నారు.

## పాత పద్ధతిలో సాగు భూములకు రైతు భరోసా అందించాలి

**ఇటిక్యాల, జులై01 ప్రభాతవార్త :** గత ప్రభుత్వం తరహాలోనే సకాలంలో వ్యవసాయం సాగుచేసే రైతులకు రైతు భరోసా పథకం అమలు చేయాలని కొండలు, గుట్టలు, నాలా భూములకు ఇవ్వరాదని ఇన్‌కంటాక్స్ వంటి ఆంక్షలు లేకుండా చూడాలని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పుటాన్‌దొడ్డి సింగిల్‌విండో కార్యాలయంలో రైతు భరోసా పథకంపై సింగిల్‌విండో చైర్మన్ రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్ సమక్షంలో రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. రైత భరోసా పథకంపై రైతుల అభిప్రాయాలను వివరిస్తూ రైతు భరోసా పథకం కింద 20ఎకరాలకు ఇవ్వాలని కొంతమంది రైతులు సూచించారు. ప్రభుత్వం ఆంక్షలు లేకుండా వ్యవసాయంసాగు చేసే రైతుల కు ఇవ్వాలని కోరారు. అంతేకాక మరి కొంతమంది రైతులు పాత పద్ధతిలో ఇవ్వాలని అలాగే కొందరు రైతులు సాగు చేసే రైతులకు కనీసం 10 ఎకరాలు ఉండాలని ప్రభుత్వం ఆంక్షలు లేకుండా చూడాలని అధికారులకు వివరించారు. అనంతరం సింగిల్‌విండో ఛైర్మన్ రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసా పంపిణీపై అభిప్రాయాలను సేకరిం చాలని ఆదేశాలు రావడంతో వ్యవసాయ అధికారులు రైతుల తో అభిప్రాయ సేకరణ జరుపుతున్నట్లు రైతులు రైతు భరోసా పథకంపై అభిప్రాయాలు చెప్పవచ్చని రైతుల అభిప్రా యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని ఆయన రైతులకు వివరించారు. వ్యవసాయం సాగుచేసే రైతులకు కనీసం 10 ఎకరాల వరకు పథకం వచ్చేలా రైతుల ప్రభుత్వా నికి సహకరించాలని సూచించారు. రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలను సేకరించగా పలు రకాలుగా రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలు అధికారులకు విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందునాయక్, సింగిల్‌విండో ఛైర్మన్ రంగారెడ్డి, వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అయూబ్, ఏఈఓ మౌనిక, డైరక్టర్ మధురెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విశ్వకర్మచార్యులు, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నీలి శ్రీనివాసులు, యుగంధర్‌రెడ్డి, మెడికల్ మద్దిలేటి యాదవ్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## మాగనూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

**మాగనూరు, జులై 01 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం మాగనూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ప్రతిరోజు పోలీస్ స్టేషన్ పరిశుభ్రంగా ఉంచాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్క రించాలని సూచించారు. జిల్లా పోలీసులు ప్రజలకు జవాబుదారిగా పనిచేస్తూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో మంచి క్రమ శిక్షణ కలిగి ఉండి సమయపాలన పాటించాలని తెలిపారు. నూతన చట్టాలు అమల్లోకి వచ్చినంతగా ప్రతి ఒక్కరు వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. టిఎస్ కాప్స్ ఆన్‌లైన్‌లో కేసుల వివరాలు నమోదు చేయడం మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేష న్‌కు వచ్చే ప్రతి పిటిషన్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచరాదని సూచించారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పెండింగ్ కేసులను సంబం ధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి ప్రతి పెండింగ్ కేసులను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కర్ణాటక బార్డర్‌లో ఉన్నందున దొంగతనాలుజరిగేఅవకాశం ఉన్నందుననిరంతరం నిఘాఏర్పాటు చేసి ఆకస్మికం గా వాహనాలు తనిఖీలలో సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటా యించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని గ్రామాలలోని సమ స్యలు తెలుసు కుని పై అధికారులకు తెలుపుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే దిశాకృషి చేయాలని, గ్రామాలలో సిసి కెమెరాలు సైబర్ నేరాలపై ట్రాఫిక్ నిబంధనలపైన ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యులకు ఘనంగా సన్మానం

**వనపర్తి టౌన్ జులై 01 ప్రభాతవార్త :** వైద్యుడు అంటే కేవలం మహా శిక్త మాత్రమే కాదని మనిషికి ప్రాణాలను కాపాడే మహాశక్తి అని టియూడబ్ల్యూజే (ఐజేయు) జర్న లిస్టులు అన్నారు. సోమవారం జాతీయ వైద్యులు దినోత్సవాన్ని పురస్కరించుకొని టీయూ డబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టులు జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ రంగారావు, డాక్టర్ చైతన్య గౌడ్, ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య, డాక్టర్ రంగారావు, డాక్టర్ చైతన్య గౌడ్, ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ సక్రు నాయక్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తల్లి జీవం పోస్తే వైద్యుడు పునర్జీవం పోస్తాడని, అలాంటి వైద్యులను నారాయణుడితో పోల్చడం మన దేశం యొక్క గొప్పతనం అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలగాలంటే వైద్యుడే ప్రధానమని అలాంటి వైద్యులను సమాజంలో సము చితంగా గౌరవించుకోవడం మనమందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మహమ్మద్ ఖలీల్, జిల్లా హెల్త్ కన్వీనర్ గంధం దినేష్, శ్రీనాథ్ , తరుణ్, ఫోటో జర్నలిస్ట్ లోకేష్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్సుమెంట్ నిధులు విడుదల చేయాలి

**గద్వాల ప్రతినిధి జులై 1 ప్రభాతవార్త:** సోమవారం నాడు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా పెండింగులో ఉన్న స్కాలర్స్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగులో ఉన్న 7 వేల కోట్ల రూపాయలు పై చిలుకు స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండు చేసింది. నిధులు ఇవ్వకపోవడం ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నత చదువులకు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందికరంగా మారిందని ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ అన్నా రు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందలేదని, దీని వలన విద్యార్థుల దగ్గరి నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. కావున ఇట్టి విషయంలో మీరు విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కృషి చేయగలరని అదనపు కలెక్టర్‌కి వినతి పత్రంఅందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి హనుమేశ్, కషిం, వీరేశ్, తిమ్మప్ప, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బొటానికల్ గార్డెన్ సూపర్

**జడ్చర్ల జులై 1 ప్రభాతవార్త:** జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ , పిజి కళాశాలలో ఉన్న తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను హైదరాబాద్‌లోని అంబర్‌పేట పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ పరవస్తు మధుకర్ స్వామి సూప రిండెంట్ ఆఫ్ పోలీస్ సందర్శించారు. వీరిని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివా సులు, గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య మొక్కతో తయారు చేసిన బొకేతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎస్పీ గార్డెన్‌లోని వివిధ భాగాలను సంద ర్శించి మొక్కలను ఎలా సంరక్షిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇలాంటి అద్భుతమైన గార్డెన్ ఉండటం ఒక గొప్ప విషయమన్నారు. పోలీసు శిక్షణా కళాశాలలో కూడాగార్డెన్ పెంచడానికిసదాశివయ్య సహాయ సహకా రాలు అవసరం అని అక్కడికి విచ్చేసి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని ఆహ్వా నించారు. బయో డైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ లో నిల్వ చేసిన అతి పెద్ద జెర్రిపోతు పాము కుబుసం చూసి అభినందించారు. సర్పరక్షణ గురించి తెలుసుకున్నారు. గార్డెన్‌లో పెంచుతున్న ఔషధ మొక్కల వివరాలు అడిగి తెలుసు కున్నారు. వీరికి గార్డెన్‌లోపెంచుతున్న సీతా అశోక, విషముష్టి, బుడర్మి మొక్కలను వైస్ ప్రిన్సిపాల్ సదాశివయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హైదరాబాద్ రీజినల్ చైర్మన్ రఘునాథ రెడ్డి, శ్రీనివాసులు, గార్డెన్ కోఆర్డినేటర్ సదాశివయ్య, వాలంటీర్లు రాహుల్, నవనీత్, ఇందు, అనసూయ పాల్గొన్నారు.

## పామాపురం పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత

**కొత్తకోట జులై 01 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం పామాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులందరూ పాస్ కావడంతో గ్రామస్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2023-2024 విద్యా సంవత్సరంలో పదో తరగతి బోర్డు ఎగ్జామ్ రాసిన 25 మంది విద్యార్థుల్లో 16 మంది విద్యార్థులు మంచి ప్రతిభను చాటారు. మిగతా 9 మంది విద్యార్థులు సైతం సప్లమెంటరీ పరీక్ష లో ఉత్తీర్ణత సాధించారు. అందరికీ అందరూ ఉత్తీర్ణత సాధించడంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు వెల్లవెత్తుతున్నాయి. ఇటీవల పదోన్నతి పై బదిలీ అయి వెల్లిన టీచర్ మున్నూరు శేఖర్ కృషి లేకపోలేదంటూ గ్రామస్తులు ప్రశంసి స్తున్నారు. ఇదే పాఠశాలలో కొంతకాలంగా నిరుపయోగంగా పడి ఉన్న కంప్యూ టర్లనూ దాత సహాయంతో వినియోగంలోకి తీసుకొస్తుండడంతో విద్యార్థులకు ప్రయోజం కలుగనుంది. ఇతర గ్రామాల నుంచి ఉన్నత విద్యను అభ్యసించడానికి పామాపురం గ్రామ పాఠశాలకు విచ్చేసే బాల, బాలికలకు బస్ పాస్‌లు ఇప్పించే ందుకు కొందరు దాతలు ముందుకు రావడం విశేషం. పాఠశాల విద్యార్థుల సంక్షే మాన్ని ఆలోచించి గ్రామస్తుల సహకారంతో సమస్యలను పరిష్కరించే దిశలో ఆలోచించే ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు, రామకృష్ణాపురం వాస్తవ్యులు శేఖర్ చౌరవ, కృషి ఇందులో లేకపోలేదంటూ ప్రశంసించారు. బదిలీ పై వెళ్లినా తమ ఊరుపాఠశాల విషయంలోఆయన సహాయ, సహకారాలు ఎప్పుడూ ఇలాగే ఉంటా యని గ్రామస్తులు అభిలషించారు. బదిలీలో భాగంగా కొత్తగా వచ్చిన ప్రధానోపా ధ్యాయులు రవి, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడం లో మరింత కృషి చేయాలని గ్రామస్తులు, యువకులు కోరుతున్నారు.

## ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాలకు ఇంఛార్జి ఎంఈఓగా ఆర్ అశోక్‌కుమార్

**ఇటిక్యాల, జులై 01 ప్రభాతవార్త:** ఇటిక్యాల, ఎర్రవల్లి నూతన మండలం 2 మండలాలకు అలంపూర్‌మండల ఎంఈఓగాపని చేస్తున్న ఆర్. అశోక్ కుమార్‌కు ఇంఛార్జిఎంఈఓగా జిల్లా విద్యాశాఖ అధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ఇటిక్యాల మండల ఇంఛార్జి ఎంఈఓగా 12 సంవత్సరాల పాటు పనిచేసి జూన్ నెల 28వతేదీన పదవి విరమణ పొంది సన్మాన కార్యక్రమం పొందారు. ఈ నేపథ్యంలోనే ఖాళీగా ఉన్న ఇటిక్యాల, ఎర్రవల్లి నూతన మండలం రెండు మండలాలకు అలంపూర్ మండల ఎంఈఓగాపని చేస్తున్న ఆర్. అశోక్ కుమార్‌కు ఇంఛార్జి బాధ్యతలను జిల్లా విద్యాశాఖ అధికారి ఇందిర ఆదేశాలు జారీ చేశారు.

## రైతునేస్తం సభ సమావేశం

**అడ్డాకుల, జులై 01 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుభరోసా పథకం అమలుపై మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో సోమవారం సింగిల్‌విండో అధ్యక్షులు మద్దూరి జితెందర్‌రెడ్డి అధ్యక్షతన ఆధ్వ ర్యంలో రైతునేస్తం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార శాఖ అధికారి పద్మ హాజరయ్యారు. కార్యక్ర మాన్ని మండల వ్యవసాయ అధికారులతో రైతు భరోసా పథకం అమలు చేయా లని ప్రభుత్వం భావిస్తుంది. పథకం అమలుపై రైతుల సూచన సలహాలు రైతుల అభిప్రాయాలను సేకరించాలని డిసైడ్ అయింది. ఈ మేరకు వ్యవసాయ అధికా రులకు రైతుల అభిప్రాయాలు సలహాలు, సూచనలు సేకరించి నివేదిక పంపా లని సూచించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, అన్ని క్లస్టర్ల ఏఈఓలు, సీఈఓ వెంకయ్యగౌడ్, ఎంపిటిసి రంగన్నగౌడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.